# "INTERNATIONAL WORLD KARATE DAY"

## Organised by: National Service Scheme

**17TH JUNE 2019**



Demonstrations given by the students on Karate day



Demonstrations given by the students on Karate day

## PAPER CLIPPINGS



# ఆత్మరక్షణకు కరాటే దోహదం

కరాటేలో భాగంగా మంటలపై దూకుతున్న యువకుడు

కరాటే ప్రదర్శిస్తున్న యువత

కరాటే ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

– కెబిఎన్ ప్రిన్సిపల్ నారాయణరావు

ప్రజాశక్తి – భవానీపురం

కరాటే వంటి విద్యలు ఆత్మరక్షణకు అండగా ఉంటాయని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ కరాటే దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే విద్యార్థులు కరాటే విన్యాసాలతో విద్యార్థులను ఆకట్టుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ కరాటే ద్వారా ప్రతి ఒక్కరూ సమాజంలో ఆపద వాటిల్లినప్పుడు తమను తాము రక్షించుకోవటానికి ఇతరులకు రక్షణగా ఉండటానికి కరాటే అండగా ఉంటుందన్నారు. తమ కళాశాల మహిళా సాధికారత వేదిక ఆధ్వర్యంలో గడిచిన పది సంవత్సరాలుగా యువతులను, చిన్నారులకు ఉచితంగా కరాటే శిక్షణ అందిస్తున్నామన్నారు. చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ కొడాలి రవిబాబు మాట్లాడుతూ.. కరాటే ద్వారా ప్రతి ఒక్కరూ తమను తాము రక్షించుకోవటమే గాకుండా ఆత్మస్థైర్యాన్ని కూడా పెంపొందించుకోవటానికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఈ.వరప్రసాద్, డాక్టర్ కె. నవీన్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ పి.ఎల్. రమేష్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

Tue, 18 June 2019
epaper.prajasakti.com/c/40487552



విద్యార్థుల కరాటే విన్యాసాలు

# కరాటేతో ఆత్మరక్షణ

» కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు

వన్‌టౌన్, జూన్ 17 : కరాటే వంటి విద్యలు ఆత్మరక్షణకు అండగా ఉంటాయని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. అంతర్జాతీయ కరాటే దినోత్సవాన్ని కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కరాటే విన్యాసాలతో ఆకట్టుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ఆపద వాటిల్లినప్పుడు తమను తాము రక్షించుకోవటానికి, ఇతరులకు రక్షణగా ఉండటానికి కరాటే అండగా ఉంటుందన్నారు. తమ కళాశాల మహిళా సాధికారత వేదిక ఆధ్వర్యంలో గడిచిన పదేళ్లుగా యువతులకు, చిన్నారులకు ఉచితంగా కరాటే శిక్షణ అందిస్తున్నామన్నారు. అదే క్రమంలో రానున్న కాలంలో కళాశాలలో మరింతగా కరాటే తరగతులను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కరాటేలో ప్రతి ఒక్కరూ శిక్షణ పొందాలన్నారు. చీఫ్ ఇన్‌స్పెక్టర్ కొడాలి రవిబాబు మాట్లాడుతూ కరాటే జపాన్ నుంచి ఇతర దేశాలకు వెళ్లినా దానిమూలాలు భారతదేశంలోనే ఉన్నాయన్నారు. కాగా, కరాటే విద్యార్థులు ప్రదర్శించిన అంశాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఈ.వరప్రసాద్, డాక్టర్ కె.నవీన్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ పీఎల్.రమేష్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మహిళా ఇన్‌స్పెక్టర్ కె.సాగరిక తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 18 June 2019
https://epaper.andhrajyothy.com/c/40481671



# కరాటేతో ఆత్మరక్షణ

కరాటే విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

వన్‌టౌన్: ప్రతి ఒక్కరి ఆత్మరక్షణకు కరాటే విద్య అండగా ఉంటుందని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ కరాటే దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కరాటే విద్యార్థులు కరాటే విన్యాసాలతో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ నారాయణరావు మాట్లాడుతూ.. ఆపదలో తమను తాము రక్షించుకోవడానికి ఇతరులకు రక్షణగా ఉండటానికి కరాటే అండగా ఉంటుందన్నారు. కరాటేలో ప్రతి ఒక్కరూ శిక్షణ పొందాలన్నారు. చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ కొడాలి రవిబాబు మాట్లాడుతూ.. కరాటే జపాన్ నుంచి ఇతర దేశాలకు వెళ్లినా దాని మూలాలు భారతదేశంలోనే ఉన్నాయన్నారు. కరాటే ద్వారా ఆత్మస్థైర్యాన్ని కూడా పెంపొందించుకోవటానికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఇ.వరప్రసాద్, డాక్టర్ కె.నవీన్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ పీఎల్ రమేష్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, మహిళా ఇన్‌స్ట్రక్టర్ కె.సాగరిక తదితరులు పాల్గొన్నారు.

Tue, 18 June 2019
epaper.sakshi.com/c/40486511

# Report

"The International World Karate Day" was celebrated by the NSS Units of Kakaraparti Bhavanarayana College on 17-06-2019 in the college premises. On this occasion Principal Dr. V. Narayana Rao said that students need to learn self-defence through martial arts like karate which is very useful in their real life. On this occasion students demonstrated different events in karate. Chief Instructor Sri K. Ravi Babu said that karate builds self confidence in students. They can save others and themselves too by learning martial arts like karate. Vice Principals Sri E. Vara Prasad, Dr. K. Naveen Kumar, Director for Academics & Planning Sri P. L. Ramesh, women karate instructor Smt. B. Sagarika attended the programme. The programme was organised by the NSS Programme Officers Sri J. Panduranga Rao, Smt B. Sagarika and Sri D. Pavan Kumar.